ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
28-05-2024
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889


2 లో

## కీరవాణి స్టూడియోకి వెళ్లిన సీఎం రేవంత్

- తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ
- సంగీతం అందించాలని కీరవాణిని కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- మన రాష్ట్ర గీతానికి పొరుగు రాష్ట్రం వారు సంగీతం అందించడమేంటన్న టీసీఎంపి
- అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ కీరవాణితో రేవంత్ రెడ్డి సమాలోచనలు
- జూన్ 2న సోనియా చేతుల మీదుగా గీతం ఆవిష్కరణ


2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ హస్తం

- రాధా కృష్ణరావు వాంగ్మూలంలో సంచలనాలు
- బీఆర్ఎస్ నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్
- ఇంటర్నెట్ కాల్స్ ట్రాక్
- ఆన్ లైన్ ట్రోలింగ్ కు ప్రణీత్ కుమార్ సాయం
- తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులో బీఆర్ఎస్ పార్టీ హస్తం ఉందని టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కృష్ణరావు వాంగ్మూలం ఇచ్చారు.

# దశాబ్ది వేడుకలకు భారీ ఏర్పాట్లు


2 లో

తెలంగాణ అధికారిక చిహ్నంలోనూ కీలక మార్పులు... చిత్రకారుడు రుద్ర రాజేశంతో రేవంత్ చర్చలు

తెలంగాణ ఏర్పాటు తర్వాత రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అన్నీ రాచరిక పోకడలతో పాలన చేసిందని రేవంత్ రెడ్డి విమర్శిస్తూ ఉంటారు. కాకతీయ కళాతోరణాన్ని కూడా ఆయన రాచరిక పోకడగానే చెబుతారు. ప్రస్తుతం తెలంగణ చిహ్నంలో ఉన్న ఆ తోరణాన్ని తొలగించే అవకాశాలు ఉన్నాయి.



# గ్యారేజీకి మేడిగడ్డ

✍ జయభేరి, కరీంనగర్, మే 27:

తెలంగాణ ప్రాణంగా బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్ బీఆర్ఎస్ అధికారంలో ఉండగానే కుంగింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ఇదీ ఒక కారణం. బ్యారేజీలోని 7వ బ్లాక్ కుంగి దాదాపు పది నెలలు కావస్తోంది. ఎన్నికలు జరగడం, ప్రభుత్వం మారడంతో ఇప్పుడు 7వ బ్లాక్ మరమ్మతులపై కాంగ్రెస్ సర్కార్ దృష్టిపెట్టింది. ఈ క్రమంలో కుంగిన గేట్లను ఎత్తే ప్రయత్నం చేస్తోంది.తాజాగా బుధవారం 7వ బ్లాక్‌లోని 16వ నంబర్ గేటు ఎత్తు తుండగా భూగర్భంలో పెద్ద శబ్దాలు వినిపించాయి. ప్రకంపనలు కూడా వచ్చాయి. దీంతో పనులు ఆపేశారు. పెద్ద శబ్దాల వెనుక ఏం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఏడవ బ్లాక్ పియర్ కింద భారీ బుంగ పడి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. దాని కారణంగానే గేటు ఎత్తుతుండగా శబ్దాలు వస్తున్నాయని భావిస్తున్నారు. గతంలో వచ్చిన వరదల కారణంగా బ్యారేజీ పునాదుల కింద ఇసుక కొట్టుకుపోయిందని బావిస్తున్నారు. దీనికారణంగా 12 వేల నుంచి 15 వేల క్యూబిక్ మీటర్ల పరిమాణంలో భారీ బొరియ ఏర్పడి ఉండొచ్చని జియో ఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షల ద్వారా అంచనావకు వచ్చారు. ప్రస్తుత పరిస్థితిలో గేట్లు ఎత్తడం మంచిది కాదని ఇంజినీర్లు భావిస్తున్నారు. పునాదుల కింద ఏర్పడిన ఖాళీలు పూడ్చిన తర్వాతనే గేట్లు ఎత్తాలని నిర్ణయించారు. ఇప్పటికే నీటి లీకేజీలను ఆపేందుకు బ్యారేజీ కుంగిన వెంటనే 40 వేల ఇసుక బస్తాలు వేశారు. ఇప్పటికీ భారీ ఖాళీ ఉందని భావిస్తున్నారుమేడిగడ్డ బ్యారేజీ దిగువన ఇసుక కొట్టుకుపోవడంతో ఏర్పడిన ఖాళీ ప్రదేశం, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఉందన్న అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. మొదట ఖాళీ ప్రదేశం గుర్తించి దానిని పూడ్చిన తర్వాతనే మరమ్మతులు చేపట్టాలని నీటిపారుదల శాఖ భావిస్తోంది. ఈమేరకు అవసరమైన పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది.



# మరో వారం రోజుల పాటు గడువును పెంచండి

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్

✍ జయభేరి, న్యూ ఢిల్లీ మే 27:

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరో వారం రోజుల పాటు జూన్ 7 వరకు తన మధ్యంతర బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. అనారోగ్య కారణాల దృష్ట్యా వైద్య పరీక్షల కోసం కేజ్రీవాల్ గడువు కోరినట్లు తెలుస్తోంది.బరువు తగ్గడం, కీటోన్ లెవెల్స్ పెరగడంతో పెట్ సిట్ స్కాన్ చేయించుకోవాల్సి ఉందని ఆయన పిటిషన్ లో తెలిపారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయగా, జూన్ 1వరకు ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

# అకడమిక్ క్యాలెండర్ రెడీ

✍ జయభేరి, హైదరాబాద్, మే 27:

వేసవి సెలవులు ముగుస్తున్నాయి. మరో రెండు వారాల్లో స్కూళ్లు తెరచుకోనున్నాయి. జూన్12 నుంచి స్కూళ్లు రీఓపెన్ చేయనున్నట్టు విద్యాశాఖ ప్రకటించింది. ఈ లోపు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. జూన్ 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ 11 రోజుల పాటు కార్యక్రమాన్ని జరపనున్నారు. అంతేకాదు.. 2024-25 అకడమిక్ ఇయర్ క్యాలెండర్‌ను కూడా విద్యాశాఖ రిలీజ్ చేసింది.వచ్చే ఏడాది 229 రోజులు వర్కింగ్ డేస్ నిర్ణయించారు. అక్టోబర్ 2 నుంచి 13 (అక్టోబర్ 2 నుంచి 14 వరకు) రోజుల పాటు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి ఐదు రోజుల క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి ఐదు రోజుల సంక్రాంతికి సెలవులు ఫిక్స్ చేశారు. ఇక ప్రతీ రోజూ స్టూడెంట్స్‌తో ఐదు నిమిషాలు యోగా, మెడిటేషన్ నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. దీంతో పాటు.. ప్రతీ నెల


2 లో

# వైరల్ ఫీవర్ తో ఉన్నా

2 లో



బెంగళూరు రేవ్ పార్టీ కేసులో సినీ నటి హేమ పోలీసుల విచారణకు హాజరుకాలేనని బెంగళూరు సీసీబీ పోలీసులకు లేఖ రాశారు. తన రేవ్ పార్టీలో లేనని వీడియో రిలీజ్ చేసిన నటి హేమకు బెంగుళూరు పోలీసులు షాక్ ఇచ్చారు ఆమె ఫోటోలను విడుదల చేశారు. సోమవారం జరిగే విచారణకు హాజరు కావాల్సి ఉండగా తాను వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నట్లు హేమ బెంగుళూరు పోలీసులకు లేఖరాశారు. సీసీబీ ఎదుట హాజరయ్యేందుకు కొంత సమయం కావాలని కోరారు.

▸▸ మొదటిపేజీ తరువాయి

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేశారు అధికారులు. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకృష్ణ రావు.. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు అంగీకరించినట్లు తెలిసింది. అలాగే ఎవరి ఫోన్ల ట్యాప్ చేశారో ఆ జాబితా బయటకు వచ్చింది. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ పోలీస్ రాధా కృష్ణరావు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పలువురు రాజకీయ నేతలను లక్ష్యంగా చేసుకుని విస్తృతంగా ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన రాధా కృష్ణరావు తన వాంగ్మూలంలో కీలక అంశాలు పేర్కొన్నారు.

రాధాకిషన్ రావు వాంగ్మూలం ప్రకారం....స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (SIB) చీఫ్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిచింది. ఎస్ఐబీ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కు ఇబ్బందిగా మారిన నేతల సమాచారాన్ని సేకరించారు. ఈ సమాచారాన్ని ఇంటెలిజెన్స్ ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ కుమార్‌కు అందించారు. ప్రణీత్ కుమార్ ఈ నేతలపై నిరంతరం నిఘా పెట్టి, బీఆర్ఎస్ పార్టీకి వీరిని ముప్పు లేకుండా వీరి ప్రొఫైల్స్ తయారుచేశారు. అయితే నిఘా పెట్టిన వారిలో ప్రతిపక్ష నేతలతో పాటు బీఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రముఖ వ్యాపారులు ఉండడం కలకలం రేపుతోంది. ఫోన్ ట్యాపింగ్ చేస్తూ నిఘా పెట్టిన వారిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు (కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో విభేదాలు ఉండడంతో), స్టేషన్ ఘన్ పూర్ అప్పటి ఎమ్మెల్యే రాజయ్య(కడియం శ్రీహరితో విభేదాలు), తాండూరు ఎమ్మెల్యేపై అసంతృప్తితో ఉన్న పట్నం మహేందర్ రెడ్డి దంపతులపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎన్టీవీ నరేంద్ర చౌదరి, ఏబీఎన్ రాధాకృష్ణ, నాగార్జునసాగర్‌కు చెందిన జానా రెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి సహా పలువురు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులపై నిఘా పెట్టారు.

గద్వాల సరిత తిరుపతయ్య, కోరుట్ల జువ్వాడి నర్సింగరావు, అచ్చంపేటకు చెందిన వంశీ కృష్ణ వ్యవహారాలపై నిఘా పెట్టి వీరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ రాజకీయ ప్రముఖులకే పరిమితం కాలేదని రాధా కృష్ణరావు తెలిపారు. నిర్మాణ, రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన పలువురు వ్యాపారవేత్తలు కదలికలు, పలు సంఘాలను ట్రాక్ చేశామని వెల్లడించారు. దీంతో అనేక మంది రాజకీయ నాయకులు, న్యాయవ్యవస్థ సభ్యులు, అధికారులు ప్రత్యక్ష ఫోన్ కాల్స్ కు బదులుగా WhatsApp, Signal, Snapchat వంటి ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించేవారన్నారు. దీంతో ప్రభాకర్ రావు, అతని బృందం ఇంటర్నెట్ కాల్స్ కమ్యూనికేషన్లను ట్రాక్ చేయడానికి ఇంటర్నెట్ ప్రోటోకాల్ డేటా రికార్డులను విశ్లేషించడం మొదలుపెట్టారన్నారు.

ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఐన్యూస్ కు చెందిన జర్నలిస్ట్ శ్రావణ్ కుమార్ కీలకం వ్యవహరించారని రాధా కృష్ణరావు తెలిపారు. 2023 ఎన్నికల సమయంలో అప్పటి మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో శ్రావణ్‌కుమార్ ప్రభాకర్‌రావుతో సంబంధాలు కొనసాగించారన్నారు. శ్రావణ్ కుమార్ ప్రతిపక్ష పార్టీ నేతలు, వారి ఆర్థిక మద్దతుదారుల గురించి ఎస్ఐబీ సమాచారం అందజేశారని తెలిపారు. ప్రత్యర్థి నాయకుల డబ్బు సీజ్ చేసేందుకు ఇన్‌పుట్స్ అందించేవాడన్నారు. ఆన్ లైన్ లో బీఆర్ఎస్ ను విమర్శించేవారిని ట్రోలింగ్ చేసేందుకు ప్రణీత్ కుమార్ బృందం సహాయం చేసిందని తన వాగ్మూలంలో రాధా కృష్ణరావు స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ లో బీఆర్ఎస్ నేతల పేర్లు కూడా వెలుగులోకి రావడంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. త్వరలో కీలక నేతల పేర్లు వెలుగులోకి వస్తాయని దర్యాప్తు అధికారులు అంటున్నారు.

## దశాబ్దివేడుకలకు భారీ ఏర్పాట్లు

దీన్ని గమనించి బీఆర్ఎస్ పార్టీ నేతలు.. కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ చిహ్నంలోనుంచి తీసేసే ప్రయత్నం చేస్తున్నారన.. వరంగల్ యువత తిరగబడాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ రాయదుర్గంలోని సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్టూడియోను ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జయ జయహే తెలంగాణ గేయంపై కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణితో రేవంత్ రెడ్డి చర్చించారు. ఇటీవలే తెలంగాణ రాష్ట్ర గేయం రికార్డింగ్ పూర్తయిందని తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గేయంలో మార్పులు చేర్పులపై మరోసారి సమాలోచనలు చేసినట్లు తెలుస్తోంది.

తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' గేయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరిలో రాష్ట్ర గేయంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. తెలంగాణ ఏర్పడక ముందు నుంచి ఈ గేయం ప్రజాదరణ పొందింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కోట్లాది మంది ఉద్యమకారుల్లో ఈ గేయం స్ఫూర్తి నింపింది. తెలంగాణలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో తెలంగాణ గీతంగా, ప్రార్థనా గీతంగా ఈ గేయాన్ని ఇప్పటికే ఆలపిస్తున్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఆ గేయానికి రాష్ట్ర గేయంగా అధికారిక హోదా కల్పించారు. ఈ పాటకు సంగీతాన్ని సమకూర్చాల్సిన బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణికి అప్పగించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ నెల 21న సీఎం రేవంత్ రెడ్డితో కీరవాణి భేటీ అయ్యారు. తెలంగాణ ఖ్యాతిని చాటిన 'జయ జయహే తెలంగాణ' పాటకు స్వరాలు చేకూర్చాలని కోరారు. అనంతరం కీరవాణి, అందెశ్రీలకు జ్ఞాపికలను అందించి సత్కరించారు. త్వరలో 'జయ జయహే తెలంగాణ' గేయం సరికొత్తగా రూపుదిద్దుకోనుందని తెలంగాణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**తెలంగాణ కళాకారులను అవమానించడమే...** 'జయ జయహే తెలంగాణ' గేయానికి సంగీతాన్ని అందించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం కీరవాణికి అప్పగించడంపై తెలంగాణ సినీ మ్యూజిషియన్స్ అసోసియేషన్(టీసీఎంఏ) విమర్శించింది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన 'జయ జయహే తెలంగాణ' గేయానికి సంగీతం అందించే బాధ్యత పొరుగు రాష్ట్రానికి చెందిన కీరవాణికి ఇవ్వడం చారిత్రక తప్పిదం అవుతుందని టీసీఎంఏ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' గేయాన్ని తెలంగాణ రాష్ట్ర గేయంగా ప్రకటించి విడుదల చేయడంపై తెలంగాణ ప్రజలు, కళాకారులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని టీసీఎంఏ నాయకులు అన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన ఇంతటి గొప్ప గేయాన్ని పాడించే అవకాశం, సంగీతాన్ని అందించే బాధ్యతను తెలంగాణ కళాకారులకు కాకుండా పొరుగు రాష్ట్రం వారికి అప్పగించడం సరైన నిర్ణయం కాదని లేఖలో పేర్కొన్నారు. సీఎం రేవంత్ తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ కళాకారులను అవమానించడమే అవుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిభావంతులైన కళాకారులు ఉన్నారని, ఈ అవకాశాన్ని తెలంగాణ వాసులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**చిహ్నం మార్పు...** తెలంగాణ రాష్ట్ర పదో అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని కూడా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. తెలంగాణ తల్లి, రాష్ట్ర చిహ్నాన్ని మార్చాలని రాష్ట్ర కేబినెట్లో ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవం ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీసుకువస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. త్తందార్లపై తిరుగుబాటు చేసిన చాకలి ఐలమ్మ, రజాకార్లపై తుపాకీ ఎక్కుపెట్టిన మల్లు స్వరాజ్యం వంటి వారి ఉద్యమస్ఫూర్తి కనిపించేలా విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు పేర్కొన్నాయి. తెలంగాణ చిహ్నంలోనూ ఉద్యమ స్ఫూర్తి, అమర వీరుల త్యాగాలు ప్రతిబింబించేలా మార్పులు చేస్తున్నారు. గతంలో రేవంత్ రెడ్డి రాచరిక పోకడల్ని తీసేస్తామని ప్రకటించారు.

తెలంగాణ చిహ్నంపై తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. పలు నమూనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేసి కొత్త చిహ్నం రెడీ చేయిస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లో ఫైనల్ చేసి రెండో తేదీన అవతరణ దినోత్సవం రోజున ప్రకటించే అవకాశం ఉంది. ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను, తెలంగాణ సాధనలో పనిచేసిన వాళ్లను ఘనంగా సన్మానించాలని భావిస్తున్నారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది తామేనని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి ఉత్సవాలు కావడంతో అత్యంత భారీగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.

అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' పాటను తెలంగాణ గీతంగా ప్రకటించారు. ఇప్పుడు దానికి ట్యూన్ కంపోజ్ చేయిస్తున్నారు. రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ చేతుల మీదుగా జూన్ 2న రాష్ట్ర గీతాన్ని రిలీజ్ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోనియా గాంధీ చేతుల మీదుగా వీటిని విడుదల చేయనున్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవం ప్రతిబింబించేలా.. చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం ఉంటాయని చెబుతున్నారు.

# హైదరాబాద్.. ఇక ఉమ్మడి కాదు

▸▸ పదేళ్లుగా పరిష్కారం కాని సమస్యలు

జయభేరి, హైదరాబాద్, మే 27




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తవుతోంది. రాష్ట్ర విభజన 2014లోనే జరిగినా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పదేళ్ల పాటు హైదరాబాద్ కొనసాగింది. ఉమ్మడి గడువు మరో నాలుగు రోజుల్లో పూర్తి కానుంది. విభజన సమయంలో హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన భవనాలు జూన్ 2 తరువాత తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. దీంతో ఇక నుంచి హైదరాబాద్‌తో ఏపికి ఎటువంటి అధికారిక, పరిపాలన సంబంధం ఉండదు.హైదరాబాదులో ఉండే భవనాలకు సంబంధించిన వివరాలతో కూడా నివేదిక తయారు చేయాలని గతంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు కూడా. ఇటీవలి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన భవనాల స్వాధీనంపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై మే 20న జరిగిన తెలంగాణ మంత్రి వర్గ భేటీలో చర్చించారు. అంతకుముందే ఉద్యోగులు, ఆస్తులు, అప్పుల విభజనపై నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్, అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు పెండింగ్ అంశాలపై పరిష్కారానికి కార్యాచరణ తయారు చేసి అధికారులు అందజేశారు.రెండు రాష్ట్రాల సయోధ్యతో ఉద్యోగుల బదిలీ సమస్యను పరిష్కరించాలన్నారు సీఎం రేవంత్, క్లిష్టమైన అంశాలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా కార్యాచరణ ఉండాలని స్పష్టం చేశారు. జూన్ తర్వాత ఏపీ ఆధీనంలోని లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ వంటి భవనాలను స్వాధీనం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.అయితే తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న ఉమ్మడి ఒప్పందం ముగింపు దశకు చేరుకున్నప్పటికీ, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లోని సంస్థలు, ఫిల్మ్ డెవలప్‌మెంట్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఆర్‌టిసి, సింగరేణి, ఆస్తుల పంపకానికి సంబంధించిన అంశాలు కొలిక్కి రాలేదు.ఇటీవల ఢిల్లీలో ఉన్న ఏపి భవన్ పంపకం అయింది. విభజన చట్టం నోడల్ ఏజెన్సీగా ఉన్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏపి, తెలంగాణ రాష్ట్రాల అధికారులతో చర్చించినప్పటికీ పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం కాలేదు. అయితే ఢిల్లీలో ఉన్న ఏపి భవన్, భూమి పంపకంపై రెండు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశం ఇంకా పూర్తి కాకపోవడంతో ఇప్పటికీ ఉద్యోగులు అటు హైదరాబాద్, ఇటు విజయవాడ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇటీవల కొన్ని కార్యాలయాలను న్యాయ రాజధాని పిలవబడే కర్నూల్ కు మార్చినప్పటికీ ఆర్థిక పరమైన అంశాలపై స్పష్టత రాలేదు.అయితే ఇటీవలి రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న రానున్నాయి. ఆ తరువాత కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. అయితే ఎన్నికల ఫలితాలకు ముందే, జూన్ 2నే రెండు రాష్ట్రాలకు మధ్య ఉన్న ఉమ్మడి ఒప్పందం ముగుస్తుంది.ఏపి, తెలంగాణ మధ్య విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల కేటాయింపు పెండింగ్‌లో ఉంది. మరోవైపు ఎపికి చెందిన ఉద్యోగులు తెలంగాణలో 1,200 మంది వరకూ ఉన్నారు. ఏపి నుండి తెలంగాణకు వెళ్లాల్సిన ఉద్యోగులు 1,600 మందికిపైగా ఉన్నారు. విద్యుత్ ఉద్యోగుల కేటాయింపుపై సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చింది. కాని పూర్తి స్థాయిలో అమలు కాలేదు.ఉద్యోగుల కేటాయింపుపై రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరుగుతుందనే సందర్భాలలో తెలంగాణ ప్రభుత్వం వెనకడుగు వేసింది. దీనివల్ల ఉద్యోగాలు కేటాయింపు కూడా మధ్యలోనే ఆగిపోయింది. విద్యుత్ బకాయిలకు సంబంధించి రూ.8 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఏపికి ఇవ్వల్సి ఉంది. అయితే ఈ అంశం కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉంది.విద్యుత్ బకాయిలు ఇప్పించాలని ఏపి సిఎం జగన్మోహన్ రెడ్డి, గత సిఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తులు చేసిన ఫలితం లేదు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తేల్చకుండా మధ్యలోనే వదిలేసింది.

## రేవంత్ సర్కస్ సంచలనం నిర్ణయం

### గుట్కా తయారీ.. అమ్మకం పై బ్యాన్

జయభేరి, హైదరాబాద్ :



**గుట్కా తింటే ఎన్నో అనర్థాలు**

- గుట్కా నమలడం వల్ల పళ్ల మీద మరకలు, పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి.
- నోటి నుంచి దుర్వాసన వస్తుంది. ముక్కుకు వాసనలు, నోటికి రుచి తెలియవు. లాలాజలం తగ్గుతుంది.
- దంతక్షయం పెరుగుతుంది. పంటిమీద ఎనామిల్ దెబ్బ తింటుంది. పుప్పిపళ్లు, చిగుళ్ల సమస్యలు ఏర్పడతాయి.
- వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది.
- పొగాకు వల్ల చిగుళ్ల వద్ద మృతకణాలు మరింతగా పేరుకుపోతాయి.
- పొగతాగేవారితో పోలిస్తే పొగాకు నమలడం, గుట్కా రూపంలో చప్పరించడం అలవాటుగా ఉన్నవారిలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి.

తెలంగాణ సర్కారు సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గుట్కా తయారీ, అమ్మకాలపై ఏడాది పాటు నిషేధం విధిస్తూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.పొగాకు, నికోటిన్‌లను కలిగిన ఉత్పత్తులు, ప్యాక్ చేసిన గుట్కా, పాన్‌మసాలాల తయారీ, విక్రయాలను బ్యాన్ చేసినట్లు వెల్లడించింది. ఈ ఉత్పత్తుల నిల్వ, పంపిణీ, రవాణాపై నిషేధం ఉంటుందని స్పష్టం చేసింది. మే 24 నుంచే ఈ బ్యాన్ అమల్లోకి వచ్చేసిందని తెలిపింది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం 2006లోని సెక్షన్ 30 లోని సబ్‌సెక్షన్ (2)లోని క్లాజ్ (a) కింద లభించే అధికారాలను వినియోగించే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఆహార భద్రత, ప్రమాణాల రెగ్యులేషన్స్ 2011 ప్రకారం ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం(Gutka Ban) తీసుకున్నట్లు పేర్కొంది. బ్యాన్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలంగాణలోని అన్ని పోలీస్ కమిషనరేట్లతో పాటు ఆర్టీసీ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు పంపించారు. ఆర్టీసీ బస్సులు, ట్రైన్లలో పాన్ మసాలాలు, గుట్కాలను రవాణా చేయడంపైనా నిషేధం అమల్లో ఉంటుంది. దీనిపై అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఇప్పటికే తమిళనాడులో కూడా గుట్కాలు, పాన్ మసాలాలపై బ్యాన్ ఉంది.

## కీరవాణి స్టూడియోకి వెళ్లిన సీఎం

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ కు సంగీతం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కీరవాణిని కోరడం, మన తెలంగాణ గీతానికి పొరుగు రాష్ట్రం వారు సంగీతం అందించడమేంటని తెలంగాణ సినీ మ్యూజీషియన్స్ సంఘం టీసీఎంఏ, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడం తెలిసిందే. ఆ మేరకు టీసీఎంఏ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసింది. అయితే ఈ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాయదుర్గంలోని కీరవాణి స్టూడియోకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర గేయం రికార్డింగ్ పూర్తయిన నేపథ్యంలో మరోసారి మార్పులు, చేర్పులపై కీరవాణితో సీఎం రేవంత్ రెడ్డి సమాలోచనలు చేశారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో, ఈ గీతాన్ని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చేతుల మీదుగా విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే వీలైనంత త్వరగా పాటకు ఫైనల్ మిక్సింగ్ చేయాలని కీరవాణి భావిస్తున్నారు. ఈ పాటను ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ 2003 లోనే రాసిన సంగతి తెలిసిందే. ముందు నాలుగు చరణాలతో పాట రాసిన అందెశ్రీ 2009 నాటికి పూర్తి పాటను రూపొందించారు. అప్పటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా ఈ గీతం విశేష ప్రజాదరణ పొందింది. రాయదుర్గంలోని ఎంఎం కీరవాణి స్టూడియోను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శించారు. జయ జయహే తెలంగాణ, గీతంలో స్వల్ప మార్పులు, చేర్పులు చేస్తున్నందున అందుకు సంబంధించి ప్రముఖ కవి అందెశ్రీ, సంగీతదర్శకులు కీరవాణితో చర్చించేందుకు సీఎం స్టూడియోకు వెళ్లారు. ఇప్పటి వరకు ఉన్న తెలంగాణ గీతంలో స్వల్ప మార్పులు,చేర్పులు చేసే కార్యక్రమం కొనసాగుతోంది. అందులో జిల్లాల ప్రస్తావనతో పాటు మరికొన్ని అంశాలు ఉండటంతో వాటి స్థానంలో ఏయే అంశాలు ఉండాలి, అన్నదానిపై చర్చించినట్టు తెలుస్తోంది. సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డితో కలిసి వెళ్లిన రేవంత్‌రెడ్డి ఆ పాటను ఒకటికి రెండు సార్లు విని అందులోని అంశాలపై చర్చించినట్టు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండడంతో గతంలో పది జిల్లాలు అన్న పదాన్నితొలిగించినట్లు సమాచారం. ఆ స్థానంలో పద పద అన్నపదాన్ని చేర్చినట్లు తెలుస్తోంది.

## వైరల్ ఫీవర్ తో ఉన్నా

దీంతో మరోసారి హేమకు నోటీసులు ఇచ్చేందుకు బెంగులూరు సీసీబీ పోలీసులు సిద్ధమయ్యారు. నేడు జరిగే విచారణకు హాజరుకావాలంటూ గతంలోనే హేమకు పోలీసులు నోటీసులు ఇచ్చారు.బెంగళూరు రేవ్ పార్టీ కేసులో నటి హేమతో సహా 8 మందిని విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేవించారు. ఈ కేసులో అరెస్టై, జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించేందుకు పోలీసులు నేడు కోర్టులో పిటిషన్ వేయనున్నారు. రేవ్ పార్టీలో 103 మంది పాల్గొనగా 86 మంది డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు ఇప్పటికే తేల్చారురేవ్ పార్టీ జరిగిన సమయంలో నటి హేమ పేరు బయటకు రావడంతో ఆ రోజు తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, హైదరాబాద్‌లో చిల్ అవుతున్నానని చెప్పుకొచ్చారు.

తాజాగా విడుదల చేసిన మనం తప్పు చేయనంత వరకు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, తప్పు చేసినా పొరపాటు జరిగినా సారీ చెప్పొచ్చని, అబద్ధం చెబితే దానిని కవర్ చేయడానికి 100 అబద్ధాలు చెప్పాల్సి వస్తుందని అందుకే అబద్ధాలు చెప్పకుండా ఉండటం మేలంటూ మరో వీడియోని పోస్ట్ చేశారు. మనసులో ఏమి పెట్టుకోకూడదని, తప్పు చేయనంత వరకు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదంటూ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ కాసేపట్లోనే డిలీట్ చేశారు.రేవ్ పార్టీలో నటి హేమ కూడా పోలీసులకు దొరికారు. కానీ తాను రేవ్ పార్టీకి వెళ్లలేదని, హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ హేమ ఓ వీడియోను విడుదలచేసి తప్పించుకునే ప్రయత్నం చేసింది. హేమ రేవ్ పార్టీలో పాల్గొన్నట్లు కర్ణాటక పోలీసులు ధృవీకరించారు. తొలుత ఆమె పేరును కృష్ణవేణిగా నమోదు చేశారు. బెంగుళూరులో జరిగిన రేవ్ పార్టీలో పాల్గొన్న వారిలో చాలామంది డ్రగ్స్ వినియోగించినట్టు పోలీసులు గుర్తించారు. మొత్తం 156మందిని ఫాంహౌస్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో 109మంది డ్రగ్స్ వినియోగించినట్టు రక్త పరీక్షల్లో తేలింది. వీరిలో 59మంది పురుషులు, 27మంది మహిళలు ఉన్నారు. పార్టీలో పాల్గొన్న వారిలో సినీ నటి హేమ కూడా ఉన్నారు.

హేమ.. కృష్ణవేణి పేరుతో రేవ్ పార్టీలో పాల్గొన్నట్టు బెంగుళూరు పోలీసులు స్పష్టం చేశారు. ఆమె కూడా మాదక ద్రవ్యాలను వినియోగించినట్టు నిర్ధారించారు.బెంగుళూరులో సన్‌సెట్ టూ సన్ రైజ్ పేరిట నిర్వహించిన పార్టీలో దాదాపు 200మంది పాల్గొన్నారు. వీరిలో ప్రధాన నిందితులు నలుగురు మినహా మిగిలిన వారిని స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. ఒక్కొక్కరి నుంచి పార్టీలో పాల్గొనడానికి రూ.2లక్షలు వసూలు చేసినట్టు పోలీసులు గుర్తించారు. రక్త పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారిని విచారించనున్నారు.

**ఏం జరిగిందంటే...**

బెంగుళూరులో గత సోమవారం తెల్లవారు జాము వరకు జరిగిన రేవ్ పార్టీని స్థానిక పోలీసులు భగ్నం చేశారు. కాన్‌కర్డ్ ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీపై దాడి చేసిన పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో విజయవాడకు చెందిన క్రికెట్ బుకీ లంకపల్లి వాసు పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీకి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, సినీ నటులు మాజరైనట్టు పోలీసులు గుర్తించారు.

## అకడమిక్ క్యాలెండర్ రెడీ

మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేయనున్నారు. నెలకు ఒక నో బ్యాగ్ డే చొప్పున ఏడాదికి 10 రోజులు అమలు చేస్తారు.ఇక జనవరి 10 నాటికి టెన్త్ సిలబస్ పూర్తి చేసేలా షెడ్యూల్ రిలీజ్ చేశారు. ఆ తర్వాత విద్యార్థులకు ప్రిపరేషన్, రివిజన్, ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ కండక్ట్ చేస్తారు. మిగిలిన క్లాసులకు ఫిబ్రవరి 28 నాటికి సిలబస్ కంప్లీట్ చేసేలా క్యాలెండర్ రిలీజ్ చేశారు. స్టూడెంట్స్ అటెండెన్స్ పడిపోకుండా టీచర్స్ జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ సూచించింది. ప్రతీ స్కూల్‌లోనూ 90 శాతం మందికిపైగా విద్యార్థులు హాజరు ఉండాలని స్పష్టం చేసింది. తరుచూ స్కూలుకు దుమ్మా కొడుతున్న విద్యార్థులపై స్పెషల్ ఫోకస్ చేయాలని తెలిపింది. అలాంటి విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించింది.ప్రతి రోజూ అరగంట పాటు రీడింగ్ యాక్టివిటీకి టైం ఇవ్వాలని విద్యాశాఖ ఆదేశించింది. స్కూల్ బుక్స్‌తో పాటు స్టోరీ బుక్స్, న్యూస్ పేపర్లు, మ్యాగజైన్లను చదివించాలని క్యాలెండర్‌లో స్పష్టం చేసింది. దీంతో పాటు.. స్టూడెంట్స్‌కి రెగ్యూలర్‌గా హెల్త్ చెకప్లను చేయించాలని అకాడమిక్ క్యాలెండర్‌లో తెలిపారు. ఏటా రెండుసార్లు పిల్లలకు కచ్చితంగా హెల్త్ చెకప్ చేయించాలని ఆదేశించారు.

# కార్పొరేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్న ఇంటర్ బోర్డ్

- కార్పొరేట్ కళాశాలలకు సహకరిస్తున్న ఇంటర్ బోర్డ్ అధికారులను సస్పెండ్ చేయాలి
- గుర్తింపు లేని కళాశాలలపై చర్యలు చేపట్టే వరకు ఏఐవైఎఫ్ నిరంతర పోరు
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**జయభేరి, హైదరాబాద్ :**




కార్పొరేట్ కళాశాలలకు ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని, కార్పొరేట్ కళాశాలలను కట్టడి చేయకుండా వారికి సహకరిస్తున్న ఇంటర్ బోర్డ్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నల్లకుంటలోని నారాయణ, శ్రీచైతన్య అనధికార కళాశాలల వద్ద అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వేసవి తరగతులను బహిష్కరించడం జరిగింది.
ఈ సందర్భంగా ఏఐ వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.. ఇంటర్ బోర్డ్ నిబంధనలు భేఖాతరు చేస్తూ అక్రమంగా, అనధికార శ్రీచైతన్య, నారాయణ, రిసోనెన్స్,అక్షర, వాసవి, తదితర కళాశాలలను కట్టడి చేయడంలో ఇంటర్ బోర్డ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేయాల్సిన అధికారులు.. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల అభివృద్ధికి సహకరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒకవేళ అధికారులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి సహకరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఎందుకు లేవని వారు ప్రశ్నించారు? ప్రస్తుతం రాష్ట్రంలో విద్యా వ్యాపారం కాకుండా... విద్య స్కామ్ జరుగుతున్నదని విమర్శించారు. పాలకులు విద్యారంగం పట్ల సమూల మార్పులు తేవాల్సిన బాధ్యత ను మరుస్తున్నదని వారు అన్నారు. ఇంటర్ బోర్డ్ అఫిలియేషన్ లేని కళాశాలలు ఎన్ని ఉన్నాయో ఇప్పటివరకు అధికారులు ఎందుకు బహిర్గతం చేయడం లేదో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. గుర్తింపు లేని కళాశాలలపై చర్యలు తీసుకునే వరకు తాము నిరంతరంగా పోరాటాన్ని కొనసాగిస్తామని వారు అన్నారు. తక్షణమే ఇంటర్ బోర్డ్ కార్పొరేట్ కళాశాలల ఆగడాలను ఆపాలని, లేనిపక్షంలో బోర్డ్ ఆదేశాలను భేకాతరు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై దాడులు చేస్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐ వైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, ఏఐ వైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్,అనిల్, కిరణ్, ఇస్మాయిల్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



## కాచీగూడ రైల్వే పరిసరాల్లో పోలీసుల నిఘా

**జయభేరి, హైదరాబాద్:**

కాచిగూడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఫుత్ పాత్ లపై జీవనం సాగిస్తున్న వారి పట్ల ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు కాచిగూడ ఏసీపీ రఘు తెలిపారు. ఈ నెల 25న కాచిగూడ పోలీస్ స్టేషన్ సమీపంలో, శ్యామ్ బాబా మందిర్ ముందు ఓ వ్యక్తిపై దాడి చేసి, అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ను, నగదును ఎత్తుకెళ్లిన ఇద్దరు దొంగలను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ రఘు మాట్లాడారు. రాంకోఠి ప్రాంతానికి చెందిన శ్యామ్ బాబు తనను ఇద్దరు వ్యక్తులు దాడి చేసి తన వద్ద ఉన్న ఫోన్ తో పాటు, 12 వందల నగదు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదు చేసిన 24 గంటల వ్యవధిలోనే నిందితులు రాజు, అబ్దుల్ ఖయుమ్ లను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్ లను రికవరీ చేసినట్లు ఏసీపీ తెలిపారు. వీరు కాచిగూడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో జీవనం సాగిస్తున్నారని, గతంలో వీరిపై ఇదే తరహా కేసు నమోదు అయినట్లు వెల్లడించారు. త్వరలో కాచిగూడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో కార్డెన్ సర్చ్ నిర్వహించి, అనుమానితులను అదుపులోకి తీసుకుంటామని ఏసీపీ స్పష్టం చేశారు.

## తెల్లాపూర్ లో పిచ్చి కుక్క స్వైర విహారం

**జయభేరి, సంగారెడ్డి:**

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 9 10 వార్డుల్లో పిచ్చికుక్క గత రెండు రోజులుగా బీభత్సం సృష్టిస్తోంది. రెండు రోజుల వ్యవధిలో 18 మందిని మందిని కరిచింది. మాంసం ఊడొచ్చేలా కరుస్తున్న పిచ్చికుక్క స్థానికుల్లో భయాందోళలను సృష్టించింది. అప్రమత్తమైన మున్సిపల్ సిబ్బంది 10 మందితో కలిసి వీధి వీధి కుక్క కోసం వెతుకులాట మొదలు పెట్టారు. అధికారులు కుక్కల బారి నుండి తమకు రక్షణ కనిపించాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పిల్లలు మహిళలు వృద్ధులు వీధుల్లో కర్రలు బ్యాటలు పట్టుకొని తిరుగుతున్నారు.

## హెట్రో ల్యాబ్ లో అగ్ని ప్రమాదం

**జయభేరి, సంగారెడ్డి:**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడ హెట్రో ల్యాబ్ ప్రరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగింది. ఈటిపి సెక్షన్లో సాల్వెంట్ రికవరీ చేస్తుండగా మంటలు ఒక్కసారిగా చెలరేగాయి ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు. భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం

## అంతర్రాష్ట్ర గంజాయి ముఠా గట్టు రట్టు

**జయభేరి, సికింద్రాబాద్:**

ఒరిస్సా నుండి మహారాష్ట్రకు అక్రమంగా గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు చేసారు సికింద్రాబాద్ జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 10వ ప్లాట్ ఫార్మ్ పైన అనుమానాస్పదంగా ఉన్న మహారాష్ట్ర నాందేడ్ కు చెందిన చందు వద్ద 15లక్షల 50వేల విలువైన 62కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ నాయకుడు వడ్త్య వెంకటేష్ నాయక్

**జయభేరి, దేవరకొండ :**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్త్య వెంకటేష్ నాయక్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ లో భాగంగా దేవరకొండలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులో వడ్త్య వెంకటేష్ నాయక్ తన పార్టీ నాయకులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వడ్త్య వెంకటేష్ నాయక్ మీడియతో మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ సూచనలు, సలహాలతో పార్టీ నాయకులు కార్యకర్తలు అందరం కలిసి పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసినట్లు పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకను పెద్దల సభకు పంపేందుకు పట్టభద్రులంతా తొక్కుతూ తీన్మార్ మల్లన్నకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసినట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు మంత్రి పదవి రావడం ఖాయమని, దేవరకొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అవుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన వారిలో దేవరకొండ మండలం మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, మర్రిచెట్టుతండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్, సూర్య తండా మాజీ సర్పంచ్ నేనావత్ నారాయణ నాయక్, శ్రీను నాయక్, జగన్ తదితరులు ఉన్నారు.

## 4200 కిలోల నల్ల బెల్లం 360 కిలోల పటిక స్వాధీనం

**జయభేరి, కొండమల్లేపల్లి :**



మండలంలోని చెన్నారం గేట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటిక ను ఆదివారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ తెలిపారు. వివరాలు కి వెళితే నల్గొండ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి సంతోష్ ఆదేశాల మేరకు, దేవరకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా కనబడ్డ ఐచర్ డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 4200 కిలోల నల్ల బెల్లం, 360 కిలోల పటికను, ఒక చరవాణిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీన పరుచుకున్న సొత్తు విలువ సుమారుగా 7,36,000 ఉంటుందని తెలిపారు. నల్ల బెల్లం మరియు పట్టికను అక్రమంగా తరలిస్తున్న (బీదర్ నుంచి బెల్లం తెచ్చే)అంగోతు రమేష్(27) తండ్రి బిచ్య నివాసం అంగోత్ తండా నిందితుడుని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టీఎస్ 05 యూఎఫ్ 7775 టాటా ఎంట్రా గూడ్స్ క్యారియర్ వాహనము అదుపులో తీసుకొని ఒకరిపై కేసు బుక్ చేసి అరెస్టు చేశామని తెలిపారు. గుడుంబా, సారా తయారీలో ఉపయోగించే నల్ల బెల్లం పటిక అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి సంతోష్ హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేస్తే పోలీసు వారికి తెలియపరచాలని ఆయన ప్రజలను కోరారు. సోదాలు నిర్వహించిన వారిలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.సంతోష్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,సబ్ ఇన్స్పెక్టర్లు ఎ.నరసింహ,పి వీరబాబు, కానిస్టేబుల్స్ మర్ల కృష్ణ, బి కృష్ణ, ఎన్ కృష్ణ పాల్గొన్నారు.



## నాట్య మయూరి అవార్డు గ్రహీతలకు అభినందన

**జయభేరి, జగిత్యాల:**

2024 కళానిలయం జాతీయస్థాయి నృత్య పోటీలు చిలకలూరిపేట పల్నాడు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన నృత్య పోటీలలో జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీ మేదిని లలిత కళ క్షేత్రం గురువులు భుజంగరావు మరియు నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్ గా విద్యార్థినిలు పోటీలో పాల్గొని నాట్య మయూరి అవార్డు గెలుచుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష సోమవారం చిన్నారి విద్యార్థినిలు జంగిలి ప్రవిష్ణ, బూసి చంద్రహాసిని, నక్షత్ర, చెట్టే భవ్య శ్రీ, కీర్తన, అక్షర, హన్సిక, సెజల్ శాన్వి, నిత్యశ్రీ, హరిణి, శ్రీకృతి, విరానిక లను అభినందించారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలునాయక్

**జయభేరి, దేవరకొండ :**

పట్టణ కేంద్రంలో సాయి చంద్ర ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ (డిపిఎల్ ) టోర్నమెంట్ ను సోమవారం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని కలిగిస్తాయని, విద్యార్థుల జీవితాలలో క్రీడలు కూడా ముఖ్యమని అన్నారు. క్రీడాకారులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నేనున్నానని భరోసా ఇచ్చారు.యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలని,గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు వెలికి తీసి, భవిష్యత్తులో క్రీడ రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి దేవరకొండ ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు




**జయభేరి, దేవరకొండ :**

పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని బూత్ నెంబర్ 592 దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మరియు బూత్ నెంబర్ 593 లో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కూడా ఓటు తప్పకుండా హక్కు వినియోగించుకోవాలని, ఓటు హక్కు తమ బాధ్యతగా భావించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**జయభేరి, దేవరకొండ :**

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పోలింగ్ ఉదయం 8 గంటలకే ప్రారంభమైంది. అన్ని చోట్ల ఎలాంటి సమస్యలూ లేకుండా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. దేవరకొండ సెగ్మెంట్ లో 15 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రారంభం అయ్యింది. పోలింగ్ కేంద్రాల వద్ద దేవరకొండ డిఎస్పీ గంటా గిరిబాబు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండలోని స్ట్రాంగ్ రూంకు అధికారులు తరలించారు. దేవరకొండ సెగ్మెంట్లో 15 పోలింగ్ కేంద్రాలు,మొత్తం ఓటర్లు 11626 గాను 8552 ఓట్లు 73.56 శాతం పోలయ్యాయని అధికారులు వెల్లడించారు. 8063 పురుషులలో 6055 మంది, 3568 మహిళా ఓటర్లలలో 2497 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ ఎన్నిక ఫలితాలను జూన్ 5వ తేదీన వెల్లడించనున్నారు.

## నిరాశ్రయులు.. అనాథలకోసం

- 253వ అన్నదాన కార్యక్రమము



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర రాజధాని భాగ్య నగరంలో రోజు రోజుకు నిరాశ్రయులు పెరిగిపోతున్నారు, మండుతున్న వేసవిలో తలదాచుకోవడానికి ఆశ్రయం కరువై ఆకలితో అలమటిస్తూ రోడ్ల పక్కన ఫుట్ పాత్ల మీదనే దయనీయస్థితులలో జీవనం సాగిస్తున్నారు. ఈ అభాగ్యులందరికి ఆశ్రయం కలిపించి ఆహారం వైద్యం అందించి స్వయం ఉపాధి కల్పించి నూతన జీవితాన్ని అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. హైదరాబాద్ లోని ముఖ్య ప్రాంతాలలో వాహనంలో సంచరిస్తూ ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులకు 253వ అన్నదాన కార్యక్రమము నిర్వహించాము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సభ్యులు కుషికోమల్, హరీష్ కుమార్, అఖిల్, నరేష్ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.




# మైనర్ డ్రైవింగ్ నెంబరు ప్లేట్లులేని వాహనాలపై..

- స్పెషల్ డ్రైవ్... పోలీస్ కమిషనర్

**జయభేరి, సిద్దిపేట:**

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... జనవరి నుండి ఈరోజు వరకు నమోదు చేసిన కేసులు వివరాలు, మైనర్ డ్రైవింగ్ పై ఈరోజు వరకు 554 కేసులు డ్రైవింగ్ చేసిన వారిపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై 628 కేసులు నమోదు చేయడం, త్రిబుల్ రైడింగ్ పై కేసులు 2510 నమోదు చేయడం జరిగింది. సెల్ఫోన్ డ్రైవింగ్ పై కేసులు 2200 నమోదు చేయడం జరిగింది. తల్లిదండ్రులు వాహన యజమానులు సరదాల గురించి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోతుందని తెలిపారు. సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగల వద్దన్నారు. ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలి, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు, మరియు మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతి వేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వినయ్ సాగర్, ట్రాఫిక్ ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు



**జయభేరి, కరీంనగర్, మే 27:**

బర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. మొన్న వరంగల్ కలెక్టర్ పేరుతో నకిలీ అకౌంట్ ఓపెన్ చేసి పలువురికి పంపిన కేటుగాళ్లు తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ అకౌంట్ ఓపెన్ చేసి సోషల్ మీడియాలో సర్క్యూలేట్ చేశారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేరుతో నకిలీ అకౌంట్ ఓపెన్ చేశారు. శ్రీలంక దేశానికి చెందిన ఫోన్ నంబరు +94755455869 నెంబర్ తో ఏర్పాటు చేసిన నకిలీ ఖాతాలను సోషల్ మీడియా ద్వారా పలువురికి పంపిస్తున్నారు. వెంటనే కలెక్టర్ అప్రమత్తమయ్యారు.జిల్లాలో సోషల్ మీడియాలో తన పేరిట వచ్చే తప్పుడు కథనాలు, ఫోన్ నంబరు నుంచి వచ్చే మోసపూరిత వాట్సప్ మెసేజ్ లను జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు నమ్మొద్దని కోరారు. జిల్లా కలెక్టర్ పేరిట మోసపూరిత మెసేజ్ లు పలు తప్పుడు కథనాలు, వాట్సప్, ఫేస్ బుక్ వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, ప్రజలు వాటిని నమ్మడం గానీ, ఇలాంటి మెసేజ్ లను షేర్ చేయడంగానీ చేయొద్దని విజ్ఞప్తి చేశారు.స్మార్ట్ ఫోన్ లు వాడే వారు తప్పక మొబైల్ యాప్లను వాడుతూనే ఉంటారు. పలు రకాల పనుల కోసం ఎన్నో రకాల వెబ్ సైట్ లను వినియోగిస్తుంటారు. దీంతో ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు లింక్ లను పంపి మోసాలకు తెరతీస్తున్నారు. అయితే ఇలాంటి అనుమానాస్పద వెబ్ సైట్ లింక్లను ఓపెన్ సోర్స్ సైబర్ టూల్స్ ను గుర్తించవచ్చని తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్ సీఎస్బీ) అధికారులు చెబుతున్నారు.

సైబర్' ముప్పును గుర్తించండిలా వెబ్ సైట్ల అక్షరాలు మారుస్తూ మోసాలు సైబర్ నేరగాళ్లు నిజమైన వెబ్సైట్లను పోలి ఉండేలా పేర్లు పెడుతూ మోసగిస్తుంటారు. ఉదాహరణకు 'yahoo.com'ను కొద్దిపాటి మార్పులతో అందులోని అక్షరాలకు సున్నాలు చేర్చి 'Yah00.com'గా మారుస్తుంటారు.అలాగే అమెజాన్ వెబ్సైట్ కు AmaZO b.net' పెడుతున్నట్లు సైబర్ భద్రత నిపుణులు వివరిస్తున్నారు. నిజమైన వెబ్సైట్లను గుర్తించేందుకు ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని సూచిస్తున్నారు. ఇంటర్నెట్ టూల్స్ సాయంతో.. ఒక వెబ్సైట్ సురక్షితమైందో లేదో గూగుల్ సేఫ్ బ్రౌజర్ ట్రాన్స్పరెన్సీ రిపోర్ట్ ద్వారా తెలుసుకోవచ్చు.ఇందుకోసం https:// transparencyreport. google. com/ safe& browsing/search? hl= en లోకి వెళ్ళి మనం చెక్ చేయాలనుకొనే వెబ్ సైట్ యూఆర్ఎల్ ను నమోదు చేస్తే అది నిజమైనదో లేక నకిలీదో చిటికెలో తెలుస్తుంది. మనకు వచ్చిన లింక్ ని వెబ్సైట్లో ఉన్న కంపెనీ విశ్వసనీయత గురించి తెలుసుకునేందుకు https://www.bbb.org/ లో సెర్చ్ చేయవచ్చు. అలాగే isithacked, virustotal, phishtank, ftc, scamalert లాంటి ఓపెన్ సోర్స్ వెబ్సైట్లు, టూల్స్ తో నకిలీ వెబ్సైట్ల నుంచి వచ్చే వైరస్, ఫిషింగ్ లింక్ లు, మాల్ వేర్ లను గుర్తించొచ్చు.

# అమూల్యం అంటే.. అమూల్యమైనది లేదా ప్రత్యేకమైనది

- అమూల్యం హైదరాబాద్ ఫ్లాగ్షిప్ స్టోర్ను హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, పింకీ రెడ్డి ప్రారంభించారు
- ఇప్పుడు ఆన్లైనే మెయిన్ లైన్ : హైదరాబాద్ మేయర్
- అమూల్యం హైదరాబాద్ స్టోర్ ఒక స్వర్గం. వారి సేకరణ చూసి నేను ఆశ్చర్యపోయాను: పింకీ రెడ్డి
- అమూల్యం హైదరాబాద్ త్వరలో భారతదేశంలోని ఐదు ప్రధాన నగరాలకు విస్తరించనుంది
- మీ టేబుల్వేర్ భారతదేశం యొక్క గత వైభవం, గొప్ప సంప్రదాయాలు, ఆచారాల కథలను చెప్పగలదు
- అమూల్యం అనేది భారతీయ కళాకారుల కళ, క్రాఫ్ట్ రూపాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఒక స్టోర్



**జయభేరి, హైదరాబాద్, మే 27:**

నగరంలో ఫ్లాగ్షిప్ స్టోర్ అయిన అమూల్యం హైదరాబాద్ను సోమవారం హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మరియు పరోపకారి పింకీ రెడ్డి ప్రారంభించారు. మీ భోజన పళ్ళెం, టీ కప్పులు, ట్రేలు, టేబుల్వేర్ కథలను చెప్పగలవు. ఆహారం తినడానికి లేదా అందించడానికి ఉపయోగించే కత్తులు, ఫోర్కులు, స్పూన్లు. ప్రారంభోత్సవం అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ సేకరణ ప్రత్యేకతగా ఉందన్నారు. నేను ఇంతకు ముందు ఇలాంటి కలెక్షన్ చూడలేదు. అవి ప్రత్యేకమైనవి. ఇప్పుడు ఆన్లైనే మెయిన్ లైన్. వారు ఆన్లైన్లో కూడా వెళ్లాలని నేను సూచించాను ఎందుకంటే వారి ఉత్పత్తులకు ఎక్కువ వర్చువల్ మార్కెట్ లో డిమాండ్ ఉంటుంది. అమూల్య హైద్రాబాద్ అంకురసంస్థ మరిన్ని శాఖలతో వేగంగా విస్తరించాలని కోరుకుంటున్నాను అన్నారు. అమూల్యమ్ స్టార్టప్ సహ వ్యవస్థాపకులు సుశాంత్, అగర్వాల్లు ఏర్పాటు చేసిన అమూల్యమ్ హైదరాబాద్ స్టోర్లో కలెక్షన్ను పింకీ రెడ్డి మెచ్చుకున్నారు. ఇది ప్రత్యేకమైన కళాఖండాలు, వివాహ బహుమతుల ఒక ప్రత్యేకమైన షాప్.





ఇది గృహోపకరణాలకు స్వర్గధామం. అద్భుతమైన సేకరణ చూసి నేను ఆశ్చర్యపోయాను. నేను ఇక్కడికి రాకమాండుకి ముందు అలా ఉంటుందని ఊహించలేదు. సుశాంత్ అగర్వాల్, త్రిషాలా అగర్వాల్, భార్యాభర్తలు కలిసి ఈ స్టార్టప్ను స్థాపించారు. వారు తమ అపార్ట్మెంట్లోని చిన్న గది నుండి ఊరగాయ తయారీతో తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. నాలుగేళ్ల కష్టపడి ఇప్పుడు బంజారాహిల్స్లోని రోడ్ నంబర్ 12లో ఉన్న తమ తొలి స్టోర్తో వచ్చారు. వివాహ బహుమతులు, వెండి సామాగ్రి, టేబుల్వేర్లకు అంకితం చేయబడిన దుకాణం మాత్రమే. ఇది మరచిపోయిన కళ, క్రాఫ్ట్ రూపాలను వెలుగులోకి తీసుకువస్తుందిపిచ్వాయి, జోధ్పూర్, ఉదయ్పూర్ ఆఫ్ కట్లరీ, క్రాకరీలో ప్రసిద్ధ. కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ కళాఖండాలు (అంబానీల వివాహానికి ప్రత్యేకమైన వివాహ బహుమతుల కోసం వార్తల్లో ఉన్న కళాకారుల నుండి సేకరించబడ్డాయి). మీ భోజన పళ్ళెం, టీ కప్పులు, ట్రేలు, టేబుల్వేర్ కథలను చెప్పగలవు. ఆహారం తినడానికి లేదా అందించడానికి ఉపయోగించే కత్తులు, ఫోర్కులు, స్పూన్లు కూడా కథలు చెప్పగలవు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ సామాజికవేత్తలు పాల్గొన్నారు. వారిలో కొందరు FLO యొక్క తక్షణ గత చైర్పర్సన్ రీతూ షా, అనేక మంది FICCI లేడీస్ ఆర్గనైజేషన్ సభ్యులు ఉన్నారు. అమూల్యం, అంటే అమూల్యమైనది లేదా ప్రత్యేకమైనది, భారతీయ కళాకారులకు గుర్తింపు, గౌరవాన్ని నిర్ధారించడంతోపాటు విలాసవంతమైన జీవనశైలి, గృహాలంకరణ వస్తువుల ద్వారా భారతీయ కళలు, చేతిపనులను ప్రోత్సహించే ఒక పెద్ద ఉద్దేశ్యంతో ప్రారంభించబడింది. వచ్చే మూడేళ్ల కాలంలో దేశంలోని మరో ఐదు ప్రధాన నగరాలకు విస్తరించనున్నామని సుశాంత్ తెలిపారు. క్రోకరీ లోతైన, గొప్ప వారసత్వం నుండి వాస్తుశిల్పం, ప్రకృతి, సంస్కృతికి సంబంధించిన వివిధ కథలను చెబుతుంది అని త్రిషాల చెప్పారు. మేము పురాతన భారతదేశం గురించి మాట్లాడే, చెప్పే టేబుల్వేర్లను అందిస్తున్నాము, వివాహం అనే ప్రత్యేకమైన భారతీయ సంస్థ యొక్క మంచి పాత సంప్రదాయాలు ఆమె చెప్పారు. టేబుల్వేర్ ఏదైనా ఇంటిలో కొత్త జీవితాన్ని నింపుతుంది. ఏదైనా ఆధునిక లేదా సాంప్రదాయ గృహాలకు సరైన జోడింపు అని సుశాంత్ వివరించారు. ఉదాహరణకు, పిచ్వాయ్ టేబుల్వేర్ సేకరణ, దాని యొక్క క్లిష్టమైన వివరాలు, రంగులు, శ్రీకృష్ణుని జీవితం, బోధనల వర్ణనల ద్వారా వర్ణీకరించబడింది. వారు సౌందర్య సౌందర్యానికి ప్రసిద్ధి చెందారు. వారు ప్రతీకాత్మకతతో సమృద్ధిగా ఉన్నారు. లోతైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉన్నారు అన్నారు. మయూర్ ద్వార్ కలెక్షన్ అక్షరధామ్ యొక్క ఆర్కిటెక్చర్, గ్రాండ్ ఎంట్రన్స్ నుండి ప్రేరణ పొందింది. 24k గోల్డ్ హ్యాండ్ స్ర్కీన్తో రాయల్టీని జోడిస్తుంది అని త్రిషాల చెప్పారు.

# విద్యార్థి నాయకుల పై పెట్టిన పూసపెల్లి కుట్ర కేసును ఎత్తివేయాలి

- ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్
- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU )
- ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం
- రాచకొండ రంజిత్ కుమార్, PDSU జిల్లా ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం కార్యవర్గం




**జయభేరి, బ్యూరో చీఫ్ వరంగల్, మే 26 :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (PDSU)రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి, వరంగల్ జిల్లా నాయకులు బి.శివ అనే విద్యార్థి నాయకుల పై పూసపల్లి పల్లి కుట్ర కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పి డి ఎస్ యు ఉపాధ్యక్షుడు రాచకొండ రంజిత్ కుమార్ అధ్యక్షతన AISF జిల్లా కార్యాలయంలో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ మాట్లాడుతూ కుట్రపూరితంగా గత ఫిబ్రవరి నెలలో ప్రజా సంఘాల నాయకులపై బనాయించిన అక్రమ కేసులో ఈనెల మే 18వ తేదీన విద్యార్థి నాయ కుల పేర్లను పూస పెల్లి కుట్ర కేసు లో అక్రమంగా చేర్చి ప్రభుత్వాన్ని కూలదోయాలానే కుట్ర చేస్తున్నట్టుగా అభియోగాలు మోపడం వెనుక విద్యార్థి ఉద్యమా లను అణిచేయాలనే ఉద్దేశంతో విద్యార్థుల సమస్యల పై ప్రశ్నించే గొంతుకలను నొక్కే ప్రయత్నంలో భాగమే నని వరంగల్ జిల్లా బార అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్ అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించిన PDSU విద్యార్థి సం ఘం నేడు ప్రజాస్వామ్య బద్ధంగా బహిరంగంగా దళిత, గిరిజన వెనుకబడిన, పేద మైనారిటీ విద్యార్థుల పక్షా న నిస్వార్థంగా గత 50 ఏళ్లుగా పోరాడుతున్న PDSU విద్యార్థి సంఘ నాయకులపై ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్రలు చేస్తున్నట్లు అభియోగాలు మోపడం దుర్మార్గమైన విషయమని అన్నారు. గత పాలకుల మాదిరిగానే తెలంగాణ విద్యార్థి వేదిక, డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ వంటి విద్యార్థి సంఘాలపై క్రూర నిర్బంధాన్ని మోపినట్లుగానే పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ప్రజాస్వామ్యం స్వేచ్ఛ మా ప్రజా పాలనలో భాగంగా అందిస్తామని హామీ ఇచ్చి నేడు నిరంకుశ, నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నది దీనిని ప్రజలు ప్రజాస్వామి క వాదులు, సంస్థలు మేధావులు, విద్యార్థి సంఘాలు ఖండించాలని పిలుపునిచ్చారు. మానవ హక్కుల వేదిక కన్వీనర్ బాదావత్ రాజు మాట్లాడుతూ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పన కోసం విద్యాసంస్థల్లో బోధనా సిబ్బందిని నియమించాలని, స్కాలర్షిప్,ఫీజు రీఎంబర్స్మెంట్ వంటి సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘాల పై కుట్ర కేసులు బనాయించే అంతటి అవ సరం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు.

విద్యార్థుల పోరాటాలు త్యాగాలు లేకుండా తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేదా? ఇదేనా మీ ప్రజా పాలన? అని విమర్శించారు. సమాజంలో అనేక పెడ ధోరణలకు వ్యతిరేకంగా విద్యార్థి పోరాటాలు జరిగాయని సమాజ స్థితిని గతినే మార్చిన చరిత్ర విద్యార్థుల పోరాటాలదేనని అన్నారు. సమాజంలో అంతరాల సమాజం పోవాలని సమసమాజం రావాలని అందుకు శాస్త్రీయ విద్యా విధానం కావాలని పోరాడుతున్న సం స్థ PDSU అని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా విద్యా ర్థి సంఘాలు ప్రజా సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాల ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నా రు. ఈ సమస్యపై రాష్ట్రవ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమా వేశాలు నిర్వహించాలని, రాష్ట్ర సీఎంకు పోస్టు కార్డు లు, యూనివర్సిటీలో సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానిం చింది. రౌండ్ టేబుల్ అనంతరం విద్యార్థి సంఘ నా యకులందరూ కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నా యిని రాజేందర్ రెడ్డి గారిని వారి కార్యాలయంలో కలిసి వెంకట్ రెడ్డి పైన తదితర విద్యార్థి నాయకుల పైన పెట్టిన అక్రమ పూసపల్లి కేసును ఎత్తివేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో PDSU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబ,PDSU మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కన్నా, గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, AISF జిల్లా ప్రధాన కార్య దర్శి సంతోష్, USFI జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, PDSU జిల్లా కార్యదర్శి నరసింహ రావు, DSA రాష్ట్ర నాయకులు శ్రావణ్, AISB ప్రవీణ్, BSP జిల్లా కన్వీనర్ మనోహర్, SSU జిల్లా కన్వీనర్ సాయి, MSF జిల్లా కన్వీనర్ శ్రీనాథ్, మహేష్ చరణ్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# కెప్టెన్‌గా తొలి ట్రోఫీ

## ఐపీఎల్ అరుదైన క్లబ్‌లో అయ్యర్

ఐపీఎల్ పదిహేడో సీజన్‌తో శ్రేయస్ అయ్యర్ తన ట్రోఫీ కలను నిజం చేసుకున్నాడు. మే 26న చెపాక్ స్టేడియంలో కెప్టెన్‌గా తొలి ఐపీఎల్ టైటిల్ అందుకొని అరుదైన క్లబ్‌లో చేరాడు. ఐపీఎల్ చరిత్రలో ట్రోఫీ సాధించిన భారత ఐదో సారథిగా అయ్యర్ రికార్డు నెలకొల్పాడు. అతడి కంటే ముందు భారత క్రికెట్ దిగ్గజాలు మహేంద్ర సింగ్ ధోనీ, గౌతం గంభీర్, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యాలు తమ జట్లకు ట్రోఫీ కట్టబెట్టారు.

నాలుగేండ్ల క్రితమే అయ్యర్ సారథిగా తొలి ట్రోఫీని ముద్దాడేవాడే. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్స్‌కు తీసుకెళ్లిన అయ్యర్‌కు షాకిస్తూ ముంబై టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. అప్పుడు చేజారిన ట్రోఫీని ఇప్పుడు పదిహేడో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున గెలిచాడు. ఓ వైపు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్‌ట్‌లో, టీ20 వరల్డ్ కప్ జట్టులో స్థానం కోల్పోయిన అయ్యర్ ఐపీఎల్ ట్రోఫీతో వార్తల్లో నిలిచాడు.

భారత క్రికెట్ బోర్డు 2008లో ఐపీఎల్ సీజన్‌ను అరంభించింది.

అప్పటి నుంచి కేవలం ఐదుగురు భారత క్రికెటర్లు కెప్టెన్‌గా ట్రోఫీ అందుకున్నారు. ఈ లిస్ట్‌లో ఎంఎస్ ధోనీ, రోహిత్‌లు ఐదు టైటిళ్లతో అగ్రస్థానంలో నిలిచారు. టీమిండియా మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన ధోనీ చెన్నై సూపర్ కింగ్స్ తరపున 2010, 2011, 2018, 2021, 2013లో ట్రోఫీలు గెలుపొందాడు.

హిట్‌మ్యాన్‌గా పేరొందిన రోహిత్ ముంబై ఇండియన్స్‌ను 2013, 2015, 2017, 2019, 2020లో చాంపియన్‌గా నిలిపాడు. ప్రస్తుతం కోల్‌కతా మెంటార్‌గా ఉన్న గౌతం గంభీర్ 2012, 2014లో సారథిగా ఆ జట్టుకు రెండు ట్రోఫీలు సాధించి పెట్టాడు. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా తొలి సీజన్‌లోనే హార్దిక్ పాండ్యా టైటిల్ కట్టబెట్టాడు.



# పురుషులకంటే మహిళలు తక్కువ వ్యాయామం చేయాలి

వ్యాయామం అనేది అందరికీ మంచిది. ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా ప్రతీరోజూ వ్యాయామం చేయాలి. కానీ పురుషుల కంటే మహిళలు కాస్త తక్కువ వ్యాయామం చేయాలి.. ఎందుకు?

వ్యాయామ పురుషులు, మహిళలు కచ్చితంగా చేయాల్సిన పని. వ్యాయామం చేయకుండా ఉంటే శరీరం మన ఆధీనంలో ఉండదు. లేనిపోని ఆరోగ్య సమస్యలు వస్తాయి. రోజూ చెమటలు పట్టేలా వ్యాయామం చేస్తే మీ మొత్తం ఆరోగ్యం బాగుంటుంది. అయితే వ్యాయామం విషయంలో పురుషులు ఎక్కువగా జిమ్‌లో గడుపుతారు. మహిళలు కాస్త తక్కువ సమయమే కేటాయిస్తారు.

నిజానికి పురుషులకంటే మహిళలు తక్కువ వ్యాయామం చేయాలని అధ్యయనాలు చెబుతున్నాయి. అలా ఎందుకో తెలుసుకోవాలి..

అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం పురుషులు వారానికి 300 నిమిషాల ఏరోబిక్ వ్యాయామం చేయగలరు. కానీ మహిళలు అలా చేయలేరు. వారు 140 నిమిషాల పాటు ఏరోబిక్ వ్యాయామం చేయవచ్చు. లేకపోతే వారి మరణ ప్రమాదం క్రమంగా పెరుగుతుంది.

ఈ పరిశోధనలో నిపుణులు మాట్లాడుతూ పురుషులతో పోలిస్తే మహిళల్లో కండర ద్రవ్యరాశి కొద్దిగా తక్కువగా ఉంటుందని చెప్పారు. మహిళలు తక్కువ కండర ద్రవ్యరాశి కారణంగా ఎల్లప్పుడూ కఠినమైన వ్యాయామాలు చేయలేరు. అయితే అధిక బరువుతో వ్యాయామం చేస్తే రకరకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. తక్కువ బరువుతో వ్యాయామం చేయడం ప్రారంభిస్తే శారీరకంగా చాలా ఆరోగ్యంగా ఉంటారు. ఫలితంగా మహిళల ఊపిరితిత్తులు, పల్స్, కార్డియోపల్మనరీ (సీపీఆర్) పనితీరు మెరుగ్గా పని చేస్తుంది.

నేషనల్ హెల్త్ 1997 నుండి 2017 వరకు అంటే 20 సంవత్సరాల వరకు ఒక సర్వే నిర్వహించింది. దాదాపు 4 లక్షల మంది పెద్దలపై ఈ సర్వే చేశారు. పురుషుల కంటే మహిళలకు తక్కువ వ్యాయామం అవసరమని ఇది చెబుతుంది. అయితే దీనిపై మరింత పరిశోధన చేయాల్సి ఉంది. చాలా మంది నిపుణులు ఈ పరిశోధనతో విభేదిస్తున్నారు. దీనిపై ఫిట్‌నెస్ నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ఈ అధ్యయనంతో తాను ఏకీభవించడం లేదని ఫిట్‌నెస్ కోచ్ జితేంద్ర అన్నారు.

ఒక్కో వ్యక్తి శరీరానికి ఒక్కోరకమైన వ్యాయామాలు అవసరమని చెప్పారు. ఒకరు ఎంత వర్కవుట్ చేయగలరు అనేది వారి శరీర బలాన్ని బట్టి ఉంటుంది. ఓ ప్రముఖ ఫిట్‌నెస్ ట్రైనర్ మాట్లాడుతూ.. మహిళల్లో హార్మోన్ల మార్పుల వల్ల వారు తరచూ రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు.

అందువల్ల మహిళలు తమ కండర ద్రవ్యరాశిని, ఎముక సాంద్రతను పెంచుకోవాలి. ప్రతి మహిళ శరీరంలో టెస్టోస్టెరాన్ లోపం వల్ల ఎముకల సాంద్రత క్రమంగా తగ్గుతోందని తెలిపారు. ప్రతి వ్యక్తి ఫిట్‌నెస్ స్థాయి వారి రోజువారీ వ్యాయామ దినచర్యపై ఆధారపడి ఉంటుంది.



# ఈ 6 ఐడియాలతో ఇంట్లో నుంచే డబ్బు సంపాదించుకోవచ్చు

ఇంటి నుండి చిన్న వ్యాపారాన్ని ప్రారంభించి డబ్బు సంపాదించుకోవచ్చు. ఇందుకోసం సరైన ప్రణాళిక ఉండాలి. చాలా లాభదాయకంగా కూడా ఉంటుంది. మీకోసం కొన్ని ఐడియాలు ఉన్నాయి.

ఇటీవలి సంవత్సరాలలో కొత్త పారిశ్రామికవేత్తలు ఎక్కువగా అవుతున్నారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఏదో ఒక బిజినెస్‌లో దిగాలని చూస్తున్నారు. చాలా మంది గృహిణులు ఇంటి నుంచి వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. ఇళ్ల నుండి చిన్న వ్యాపారాన్ని ప్రారంభించడం గొప్ప అవకాశాన్ని అందిస్తుంది. మన దగ్గర ఇలాంటి మార్కెట్ అనువైనది. ఎందుకంటే పెట్టుబడి తక్కువగా పెట్టి.. లాభాలు పొందవచ్చు. ఇంట్లో నుంచి బిజినెస్ చేసేందుకు కొన్ని ఐడియాలు మీకోసం..

**ఆన్‌లైన్ ట్యూటరింగ్ :** ఆన్‌లైన్ లెర్నింగ్ వెబ్‌సైట్‌ల పెరుగుదల, నాణ్యమైన విద్య కోసం డిజిటల్ మీద జనాలు పడుతున్నారు. దీంతో ఆన్‌లైన్ ట్యూటరింగ్ అభివృద్ధి చెందుతున్న వ్యాపారంగా మారింది. మీకు ఏదైనా రంగంలో నైపుణ్యం లేదా ప్రతిభ ఉంటే, మీరు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఆన్‌లైన్ ట్యూటరింగ్ సేవలను అందించవచ్చు. ఉదాహరణకు మీకు హిందీ ఎక్కువగా మాట్లాడటం వస్తే.. మీరు వేరేవారికి ఆన్ లైన్ ద్వారా హిందీ నేర్పవచ్చు.

**గృహ ఆధారిత క్యాటరింగ్:** తెలుగు రాష్ట్రాల వంటకాల రుచులు ప్రత్యేకమైనవి. మీకు వంట చేసే నైపుణ్యాలు ఉంటే, ఇంట్లో క్యాటరింగ్ వ్యాపారాన్ని ప్రారంభించండి. మీరు మీ ప్రాంతంలో చిన్న సమావేశాలు, పార్టీలు లేదా ఈవెంట్‌ల కోసం ఇంట్లో తయారుచేసిన స్నాక్స్, డెజర్ట్‌లు లేదా క్యాటరింగ్‌ను అందించడంలో ఎదగవచ్చు. స్విగ్గీ, Zomatoలో మీ ఆహారాన్ని జాబితా చేయడం ద్వారా మీరు కొత్త కస్టమర్‌లను పొందవచ్చు. ఇంట్లో నుంచి క్యాటరింగ్ సర్వీస్ అందిస్తే మీకు పెట్టుబడి కూడా ఎక్కువగా ఉండదు.

**కళాకృతులు :** భారతదేశ సాంస్కృతిక వారసత్వం హస్తకళలతో నిండుగా ఉందని చెప్పవచ్చు. మీరు హ్యాండ్‌మేడ్ క్రాఫ్ట్‌లు, నగలు, పెయింటింగ్‌లు, మరేదైనా కళాకృతులు తయారు చేయడంలో నిపుణులైతే లేట్ చేయకుండా ఈ బిజినెస్ స్టార్ట్ చేయవచ్చు. ఇకామర్స్ సైట్‌లలో మీరు నమోదు అయి అక్కడ కూడా అమ్ముకోవచ్చు. లేదు అంటే సొంతంగా ఒక యాప్ డిజైన్ చేయించుకోవచ్చు. ఆన్‌లైన్‌లో విక్రయించవచ్చు.


**కంటెంట్ రైటర్ :** డిజిటల్ యుగంలో కంటెంటే రారాజు. అనేక వ్యాపారాలు తమ వెబ్‌సైట్‌లు, బ్లాగులు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల కోసం నాణ్యమైన కంటెంట్ కోసం నిరంతరం వెతుకుతున్నాయి. మీకు రాత నైపుణ్యాలు ఉంటే వారి బిజినెస్ మెరుగుపరిచే ఐడియాలతో పని చేయవచ్చు. వ్యాపారాలు, వ్యక్తులకు మీరు ఫ్రీలాన్స్ ప్రాతిపదికన కంటెంట్‌ను అందించవచ్చు.

**డిజిటల్ మార్కెటింగ్ సేవలు :** ఆన్‌లైన్ వ్యాపారాల విస్తరణతో డిజిటల్ మార్కెటింగ్ సేవలకు డిమాండ్ ఆల్ టైమ్ హైలో ఉందని చెప్పవచ్చు. మీకు SEO, సోషల్ మీడియా మార్కెటింగ్, కంటెంట్ మార్కెటింగ్, ఈమెయిల్ మార్కెటింగ్‌లో నైపుణ్యాలు ఉంటే మీ సేవలను ఇంటి నుండి వివిధ పరిశ్రమలకు అందించవచ్చు. తద్వారా డబ్బు పొందవచ్చు.

**ఆన్‌లైన్ వ్యాపారం :** ఇకామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల పెరుగుదల ఆన్‌లైన్ వ్యాపారానికి మంచి బూస్ట్ ఇచ్చింది. వ్యాపారాన్ని ప్రారంభించడాన్ని గతంలో కంటే సులభతరం చేసింది. మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న ఉత్పత్తులను సంస్థల నుంచి నేరుగా కొనవచ్చు. మీరు బల్క్‌గా కొంటే తక్కువ ధరకే అందిస్తారు. వాటిని అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ లేదా eBay వంటి ప్లాట్‌ఫారమ్‌లలో రిటైల్ ధరలకు తిరిగి విక్రయించవచ్చు.

ఇంటి నుండి ఒక చిన్న వ్యాపారాన్ని ప్రారంభించడం పెద్ద పనేం కాదు. కానీ ప్లానింగ్ సరిగా ఉండాలి. ఇలా డబ్బు సంపాదించడం సాధ్యమవుతుంది. అత్యంత లాభదాయకంగా కూడా మారుతోంది. సరైన నైపుణ్యాలు, అభిరుచి, అంకితభావంతో మీ కలలను రియాలిటీగా మార్చవచ్చు. మంచి గుడ్ విల్ సృష్టించవచ్చు. అది ఆదాయాన్ని మాత్రమే కాకుండా సంతృప్తిని అందిస్తుంది.









# చీరకట్టులోనే అసలైన అందం

'భజేవాయువేగం' చిత్రంలో తాను సంప్రదాయ పాత్రలో కనిపిస్తానని, తెలుగులో తన కెరీర్‌కు మంచి బ్రేక్‌నిచ్చే సినిమా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది ఐశ్వర్యమీనన్. 'స్పై' చిత్రం ద్వారా తెలుగులో అరంగేట్రం చేసిన ఈ అమ్మడు 'భజేవాయువేగం' చిత్రంలో హీరో కార్తికేయ గుమ్మకొండ సరసన నటిస్తున్నది. ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా కథానాయిక ఐశ్వర్యమీనన్ సోమవారం పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'ఈ సినిమాలో నేను బ్యూటీషియన్ ఇందు పాత్రలో కనిపిస్తా. కథాగమనంలో నా పాత్ర కీలకంగా ఉంటుంది. హీరోని ఎంతగానో ఇష్టపడుతూ ప్రతి విషయంలో అతనికి అండగా నిలుస్తుంటాను. సినిమా మొత్తం నేను సంప్రదాయ చీరకట్టులో కనిపిస్తా. నాకు ఈ తరహా క్యారెక్టర్స్ చాలా ఇష్టం. నిజజీవితంలో కూడా సంప్రదాయ వస్త్రాలను ఇష్టపడతాను. చీరకట్టులోనే అసలైన అందం ఉంటుంది' అని చెప్పింది. 'స్పై' సినిమా తర్వాత తెలుగులో చాలా ఆఫర్లొచ్చాయని, సెలెక్టివ్‌గా కథలను ఎంచుకుంటున్నానని, దక్షిణాది భాషల్లో తెలుగుకే తన తొలి ప్రాధాన్యత అని ఆమె పేర్కొంది. 'భజేవాయువేగం'లో రొమాంటిక్ పార్ట్ తక్కువగా ఉంటుందని, యాక్షన్ అంశాలు కలబోసిన మాస్ కథాంశమిదని చెప్పింది. 'కమర్షియల్ సినిమాల ద్వారా గుర్తింపుతెచ్చుకోవాలనుకుంటున్నా. తెలుగులో ప్రస్తుతం మూడు సినిమాలు చేస్తున్నా. మరో రెండు చిత్రాలకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. తమిళంలో ఓ లవ్‌స్టోరీలో నటిస్తున్నా' అని ఐశ్వర్యమీనన్ తెలిపింది.

# కల్ట్ డైరెక్టర్‌తో కమిటయ్యాడా?

కొన్ని కాంబినేషన్లు అనుకుంటేనే అభిమానుల్లో వైబ్రేషన్లు మొదలవుతాయి. అలాంటి వార్తే ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. తమిళ దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో రామ్‌చరణ్.. ఇది సింపుల్‌గా ఈ వార్త సారాంశం. వెట్రిమారన్ అనగానే.. ఆడుకాలం, విసారణై, వడాచెన్నై, అసురన్, విడుతలై 1 సినిమాలు గుర్తొస్తాయి. సామాజిక సమస్యలోని తీవ్రతను కఠినంగా, నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా తెరపై ఆవిష్కరించడం వెట్రిమారన్ శైలి. ఆయన తీసిన సినిమాలన్నీ అలాగే ఉంటాయి. అందులో పాత్రలే కనిపిస్తాయి తప్ప, స్టార్లు కనిపించరు. అలాంటి దర్శకుడు రామ్‌చరణ్‌తో సినిమా చేస్తున్నాడంటే, ఆ కథ ఎలా ఉంటుంది? అనే ఊహే రోమాంఛితం చేస్తుంది. నేరుగా తెలుగు సినిమా చేయాలనే కోరిక వెట్రిమారన్‌లో ఎప్పటినుంచో ఉంది. గతంలో తారక్‌కి కథ కూడా చెప్పారాయన. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ వర్కవుట్ కాలేదు. అయితే.. రీసెంట్‌గా రామ్‌చరణ్‌కు ఓ కల్ట్ సబ్జెక్ట్ వినిపించారట వెట్రిమారన్. చరణ్‌కు కూడా కథ బాగా నచ్చిందని తెలుస్తున్నది. ప్రస్తుతం శంకర్ 'గేమ్‌చేంజర్', బుచ్చిబాబు సాన సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు చరణ్. ఈ సినిమాల తర్వాత రామ్‌చరణ్ చేసే సినిమా ఇదే అవుతుందనే వార్త బలంగా వినిసిస్తున్నది.





# నవ్య సంగీత సంస్కృతికి అంకురార్పణ

'దక్షిణభారతంలో ఐపాప్ సంగీత సంస్కృతిని పరిచయం చేసి, దానికి పటిష్టమైన పునాది వేస్తున్న సంగీత సంస్థ 'వైవీఆర్‌ఎల్'. సంగీత ప్రేమికులైన యువతరానికి ఒకేఒక గమ్యం ఈ 'వైవీఆర్‌ఎల్'' అని సంస్థాధినేతలు చెబుతున్నారు. తెలుగునాట ఈ సంస్థ నుంచి రెండు పాటలు విడుదలయ్యాయి. ఈ పాటలు ఇంటర్నెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయని వారు తెలిపారు. 'ఓ సెలియా'.. అంటూ సాగే తొలి పాటకు గణేశ్ క్రొవ్విది, రిక్కీ బి, ఫిరోజ్ ఇజ్రాబెల్ సంగీతం అందించగా, కావ్యా కల్యాణ్‌రామ్ ఆ పాటలో నటించింది. ఈ మెలొడీకి సంగీత ప్రియుల నుండి విశేష ఆదరణ లభిస్తున్నదనీ, తాజాగా రెండో పాటను కూడా విడుదల చేశామని.. 'సిన్నదాని సూపులే..' అంటూ సాగే ఈ పాటకు యాడిక్రీజ్ సంగీతం అందించగా, శ్రీసత్య, వినోద్‌కుమార్ ఎస్., సాకేత్ కొమండురి, దాసరి మేఘననాయుడు నటించారు. ఇది కూడా పెద్ద హిట్ అవుతుందని వైవీఆర్‌ఎల్ వారు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు పాటలు వైవీఆర్‌ఎల్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు.



# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఈ స్థాయిలో ఉన్నాను

'అడుగు పెట్టిన ప్రతి రంగంలోనూ చరిత్ర సృష్టించి, మరణానంతరం కూడా జనహృదయాల్లో బ్రతికుండే మహనీయులకే జయంతులు జరుగుతాయి. నా దృష్టిలో ఎన్టీఆర్ లాంటి మహాపురుషులకు జరిగేది మాత్రమే జయంతి.' అన్నారు దర్శకుడు వైవీఎస్ చౌదరి. నేడు(మే 28) సంయుక్తాంధ్ర మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకొని ఆయన 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. 'కళారంగంలోనే కాక, రాజకీయరంగంలో కూడా ఎందరికో ఎన్టీఆర్ స్ఫూర్తిప్రదాత. ఆయన స్ఫూర్తితోనే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాను. అందుకే.. ఆయన చిత్రపటంతోనే నా బొమ్మరిల్లు సంస్థ లోగోను రూపొందించాను. ఈ అరుదైన ఫొటో వెనుక ఓ కథ ఉంది. ఇది అన్నగారి 'రక్తసంబంధం' సినిమాలోని 'చందురుని మించు అందమొలికించు..' పాటలో స్టిల్.

ఆ పాటలో కూడా రెండుమూడు షాట్స్‌లో మాత్రమే ఈ ఫొటో కనిపిస్తుంది. ఆ సినిమా అనంతరం నిర్మాతలు డూండీ, సుందర్‌లాల్ నెహతా ఆ చిత్రపటాన్ని ఎన్టీఆర్‌కి బహూకరించారట. దాన్ని నేను హరికృష్ణగారి ఇంట్లో చూశాను. ఆయన్ని రిక్వెస్ట్ చేసి, ఆ చిత్రపటాన్ని నా బొమ్మరిల్లు లోగోకి పెట్టుకున్నాను. కీరవాణిగారు, తను పూజించే జీసెస్ కోసం రాసుకుని, స్వరపరిచిన 'నా పరిపూర్ణ పరిశుద్ధ' గీతాన్ని నా బేనర్ సాంగ్‌కి అడిగాను. ఆయన కూడా రామారావుగారి అభిమాని కావడంతో ఆనందంగా ఇచ్చారు.' అని తెలిపారు వైవీఎస్. ఇంకా చెబుతూ 'తెలుగు భాషకు పట్టాభిషేకం చేసిన తెలుగుతేజం ఎన్టీఆర్. రక్తబంధాలకు అతీతంగా తెలుగువారందరికీ ఆయన అన్నగా నిలిచారు. 'అన్న' అనే బంధానికి శాశ్వత నిర్వచనాన్నిచ్చారు. తెలుగుజాతి ఉన్నంతవరకూ ఎన్టీయార్ చిరస్మరణీయుడే' అంటూ కొనియాడారు వైవీఎస్ చౌదరి.

# గుణశేఖర్ కొత్త సినిమా

టాలీవుడ్ టాలెంటెడ్ దర్శకుల జాబితాలో టాప్‌లో ఉంటాడు గుణశేఖర్. చివరగా హిస్టారికల్ రొమాంటిక్ డ్రామా శాకుంతలం సినిమాతో ప్రేక్షకులను పలుకరించాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా విడుదలైన తర్వాత చాలా కాలానికి గుణశేఖర్ మళ్లీ వార్తల్లో నిలిచాడు. గుణశేఖర్ తన కొత్త సినిమాకు సంబంధించిన అప్‌డేట్ అందించాడు. మీ అందరి కోసం ఓ ఎక్జయిటింగ్ అప్‌డేట్ వేచి ఉంది. తాజా టాక్ ప్రకారం హోం బ్యానర్ గుణ టీం వర్క్స్‌పై ఈ సినిమాను తెరకెక్కించబోతున్నాడు. ఈ నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి నెక్స్ట్ ఎలాంటి సినిమా రాబోతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు సినీ జనాలు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com